రిపోర్టర్లు కావలెను
తొలి సమయం
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 289 శుక్రవారం 07-11-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-


# బయ్యారం కాంగ్రెస్ లో ముసలం మూల మధుకర్ రెడ్డి...


బి ఆర్ ఎస్ పాలనలో విసిగిన కాంగ్రెస్ శ్రేణులు పార్టీని వీడకుండా, 10 ఏళ్ళుగా మళ్ళీ కాంగ్రెస్ వొస్తుంది, రావాలి అనే దృఢ సంకల్పం తో ఇల్లందు నియోజజక వర్గం బయ్యారం మండలం లో పనిచేసిన టౌన్ అధ్యక్షులు, నాయిని శ్రీనివాస్ రెడ్డి పై దాడి జరిగిన కారణంగా,11రోజులుగా తన పై దాడికి నిరసనగా, రిలే నిరాహార దీక్షచేస్తున్నారు, గతం లో బిఆర్ ఎస్ లో చక్రం తిప్పి అది ఓడిపోయాక ప్రజలతరుపున ప్రతిపక్షంగా, బిఆర్ఎస్ తరుపున ప్రజల బాధ్యత నుండి తప్పించుకొని అధికార కాంగ్రెస్ పార్టీలో చేరి, కాంగ్రెస్ పార్టీని ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీల్లో కన్ఫ్యూషన్ సృష్టిస్తూ... కాంగ్రెస్ ముఖ్య నాయకులను తొక్కి పడుతూ, నాపై కొంతమందిని, ఉసికొలిపి దాడులకు ప్రేరణచేసి, కుట్రలు చేసి కేసులు కాకుండా తప్పించుకోవడం, మూలకు ఎలా సాధ్యం అని నాయిని శ్రీనివాస్ రెడ్డి దీక్ష ముగింపు సందర్భంగా ప్రశ్నించారు



2లో

# 'జంగిల్ రాజ్ వల్ల బిహార్‌లో జరిగిన అభివృద్ధి శూన్యం'

- ఆర్‌జేడీపై ప్రధాని మోదీ ఫైర్
-బిహార్‌లోని ఆరారియా ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న ప్రధాని మోదీ



: బిహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్ వేళ విపక్ష ఆర్‌జేడీపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఫైర్ అయ్యారు. 15 ఏళ్ల ఆర్‌జేడీ జంగిల్ రాజ్ వల్ల రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. గురువారం రోజు బిహార్‌లోని అరారియాలో ఎన్నికల ప్రచార ర్యాలీలో ప్రసంగిస్తూ నిల్ బటే సన్నాటా అనే పదాన్ని ప్రధాని ప్రయోగించారు. 'సున్నాను సున్నాతో భాగిస్తే ఏమీ మిగలదు' అని దానర్థం. జంగిల్ రాజ్ కాలంలో ఎన్ని ఎక్స్‌ప్రెస్ వేలు, వంతెనలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు, టూరిస్ట్ సర్క్యూట్‌లు నిర్మించారు అంటే వచ్చే సమాధానం సున్నా అని మోదీ విమర్శించారు. 1990 నుంచి 2005 వరకు సాగిన జంగిల్ రాజ్ వల్ల యావత్ బిహార్ రాష్ట్రం నాశనమైందన్నారు. ప్రభుత్వాన్ని నడుపుతున్నామనే పేరుతో ఖజానాను ఆర్‌జేడీ లూటీ చేసిందని ఆరోపించారు.'15 ఏళ్ల జంగిల్ రాజ్‌లో కోసీ నదిపై ఎన్ని వంతెనలు కట్టారు ? సున్నా. కనీసం ఒక్కటి కూడా నిర్మించలేదు. అస్సలు రాష్ట్ర ప్రజలను పట్టించుకోలేదు. అప్పట్లో బిహార్‌ను పాలించిన జంగిల్ రాజ్ పార్టీలు తామే అంతిమ పాలకులం అని భావించేవి. కానీ నా దృష్టిలో ప్రజలే సుప్రీం. ఆనాడు రాష్ట్రాన్ని పాలించిన వాళ్లు తమను తాము 'మాయీ-బాప్'

మిగతా 2లో

# ట్రంప్ వ్యాఖ్యల ఎఫెక్ట్- అణు పరీక్షలకు ఆదేశించిన రష్యా అధ్యక్షుడు పుతిన్!



# పోలింగ్ వేళ బిహార్‌లో ఉద్రిక్తత- డిప్యూటీ సీఎం సిన్హా కాన్వాయ్‌పై రాళ్లదాడి

-బిహార్ ఉపముఖ్యమంత్రిపై రాళ్ల దాడి- మట్టి, ఆవు పేడ, రాళ్లను విసిరిన ప్రజలు



: బిహార్‌లో అసెంబ్లీ మొదటి దశ పోలింగ్ జరుగుతున్న వేళ లఖిసరాయ్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీజేపీ నేత, ఉప ముఖ్యమంత్రి విజయ్ కుమార్ సిన్హాకు చేదు అనుభవం ఎదురైంది. ఆయన కాన్వాయ్‌పై కొందరు గుర్తుతెలియని వ్యక్తులు రాళ్లు రువ్వారు. కారుపై మట్టి, ఆవు పేడ, చెప్పులను విసిరారు. విజయ్ సిన్హాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అయితే తనపై ఆర్‌జేడీ మద్దతుదారులే దాడి చేసినట్లు అని విజయ్ కుమార్ సిన్హా ఆరోపించారు. దీనిపై భారత ఎన్నికల సంఘం స్పందిస్తూ తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

గురువారం విజయ్ కుమార్ సిన్హా లఖిసరాయ్ నియోజకవర్గంలోని ఖోరియారీ గ్రామంలో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయడానికి వచ్చారు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో దాదాపు 50-60 మంది బ్లూత్ నవంబర్ 404,405 వద్దకు వచ్చారు. వారు విజయ్ సిన్హా వాహనాన్ని చుట్టుముట్టి అడ్డుకున్నారు. చెప్పులు, ఆవు పేడను కారుపైకి విసిరారు. రాళ్లతో కూడా దాడి చేశారు. వెంటనే ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఆర్‌జేడీ అధికారంలోకి వస్తే ఆటవికి రాజ్యాన్ని ఏర్పాటు చేస్తుందని చెప్పడానికి ఈ ఘటనే నిదర్శనమని విజయ్ సిన్హా అన్నారు. 'నా కాన్వాయ్‌పై చెప్పులు, ఆవు పేడ విసిరారు. రాళ్లతో కూడా దాడి చేశారు. ఆర్‌జేడీ కార్యకర్తలు పోలింగ్ బూత్‌ను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించారు. దీనిపై ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక యంత్రాంగం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. దీనిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం. వీరు ఆర్‌జేడీ గూండాలు.

# బిహార్ ఎన్నికల్లో ఓట్లు చోరీకి బీజేపీ యత్నం

- దేశాన్ని జంగిల్ రాజ్‌గా మార్చారు : రాహుల్ గాంధీ
-పెళ్లి ఎప్పుడు చేసుకుంటారని రాహుల్‌ను ప్రశ్నించిన బాలుడు



2

# న్యూయార్క్‌కు కొంత సాయం చేస్తాం- మమ్దానీ గెలుపు తర్వాత వెనక్కి తగ్గిన ట్రంప్

◆ న్యూయార్క్ మేయర్ ఎన్నికల ఫలితాల తర్వాత ట్రంప్ వైఖరిలో మార్పు- మమ్దానీకి కొంతైనా సాయం చేస్తామని ప్రకటన



: న్యూయార్క్ మేయర్ ఎన్నికల్లో జొహ్రాన్ మమ్దానీ గెలిస్తే నగరానికి అందించే ఫెడరల్ నిధులను తగ్గిస్తానని గతంలో హెచ్చరించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫలితాల తర్వాత కొంతమేర వెనక్కి తగ్గారు. మమ్దానీ గెలిస్తే న్యూయార్క్ సిటీకి ఫెడరల్ ఫండింగ్ తగ్గించే అవకాశముందని ఎన్నికల ముందు ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. అయితే, మమ్దానీ విజయం అనంతరం మయామిలో జరిగిన అమెరికా బిజినెస్ ఫోరమ్‌లో మాట్లాడిన ట్రంప్ న్యూయార్క్ విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఇందుకోసం వారికి తాను కొంతైనా సాయం చేస్తానని ప్రకటించారు.అలాగే, జొహ్రాన్ మమ్దానీ, డెమోక్రాట్లపై మాత్రం ట్రంప్ తన విమర్శలను కొనసాగించారు. కమ్యూనిస్టులు దేశాన్ని విపత్తులోకి నెట్టేశారని విమర్శించారు. ఇప్పుడు కొత్తగా వచ్చిన కమ్యూనిస్టు

మిగతా 2లో

# హరియాణాలో ఓటు చోరీ అవాస్తవం- రాహుల్ నాయకుడిగా ఉన్నంత కాలం కాంగ్రెస్ గెలవదు : కిరణ్ రిజిజు



2

# బయ్యారం కాంగ్రేస్ లో ముసలం మూల మధుకర్ రెడ్డి...

**బి ఆర్ ఎస్ పాలనలో విసిగిన కాంగ్రేస్ శ్రేణులు పార్టీని వీడకుండా, 10 ఏళ్ళుగా మళ్ళీ కాంగ్రేస్ వొస్తుంది, రావాలి అనే దృఢ సంకల్పం తో ఇల్లందు నియోజజక వర్గం బయ్యారం మండలం లో పనిచేసిన టౌన్ అధ్యక్షులు, నాయిని శ్రీనివాస్ రెడ్డి పై దాడి జరిగిన కారణంగా,11రోజులుగా తన పై దాడికి నిరసనగా, రిలే నిరాహార దీక్షచేస్తున్నారు, గతం లో బిఆర్ ఎస్ లో చక్రం తిప్పి అది ఓడిపోయాక ప్రజలతరుపున ప్రతిపక్షంగా, బిఆర్ఎస్ తరుపున ప్రజల బాధ్యత నుండి తప్పించుకొని అధికార కాంగ్రేస్ పార్టీలో చేరి, కాంగ్రేస్ పార్టీని ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీల్లో కన్ఫ్యూషన్ సృష్టిస్తూ... కాంగ్రేస్ ముఖ్య నాయకులను తొక్కి పడుతూ, నాపై కొంతమందిని, ఉసికొలిపి దాడులకు ప్రేరణచేసి, కుట్రలు చేసి కేసులు కాకుండా తప్పించుకోవడం, మూలకు ఎలా సాధ్యం అని నాయిని శ్రీనివాస్ రెడ్డి దీక్ష ముగింపు సందర్బంగా ప్రశ్నించారు**

- గత బిఆర్ఎస్ పాలనలో హవా నడిపించి, శతవిధాల కాంగ్రేస్ ఓటమికి పనిచేసి, వోడాక,ప్రజలను విస్మరించి,ప్రతిపక్షపాత్ర వహించకుండా,తిరిగి కాంగ్రేస్ పార్టీలో చేరిన మూలతో, కాంగ్రేస్ పార్టీ నష్టపోతుందని, వెంటనే కాంగ్రేస్ పార్టీ అతనిపై స్పష్టతకు రావాలిఅని కోరుకుంటున్న నాయిని శ్రీనివాస్ రెడ్డి తో పాటు కాంగ్రేస్ శ్రేణులు
- 10 ఏళ్ళు అధికారాన్ని ఆరగించి, తిరిగి ప్రజల తీర్పును గౌరవించి, ప్రతిపక్షంగా ప్రజలకు బాసటగా ఉండాల్సిన మూల మధూకర్ రెడ్డి వైఖరి ముమ్మాటికీ అధికార, ప్రతిపక్ష పార్టీలను అవమాన పర్చడం గా బావించాలి అంటున్న బయ్యారం క ాంగ్రేస్ పార్టీ అసంతృప్త శ్రేణులు..
- అధికార, ప్రతిపక్ష పార్టీల్లో రాజకీయ గందరగోళం సృష్టిస్తున్న మూల మధుకర్ రెడ్డి పై కాంగ్రేస్ పార్టీ చర్యలు తీసుకోవాలి,
- బయ్యారం టౌన్ కాంగ్రేస్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి



**తొలి సమయం, మహబూబాబాద్/ బయ్యారం నవంబర్ 6:** కాంగ్రేస్ పార్టీ కనుక నిజమైన కార్యకర్తలు, నాయకులను కాపాడుకోకుంటే కాంగ్రేస్ పార్టీ భవిష్యత్తు ప్రశ్నర్ధకంగా మిగిలిపోతుందని నాయిని శ్రీనివాస్ రెడ్డి ఏకరువు పెట్టారు..ఆయన మాట్లాడిన మాటలు ఎలా ఉన్నాయి..ఇల్లందు నియోజక వర్గంలో గత టిఆర్ఎస్ పాలనలో ముఖ్య నాయకుల్లో ఒకరుగా ఉన్న మూల మధూకర్ రెడ్డిని మేము ఎలా నమ్మాలో అర్థం కాని పరిస్థితి అన్నారు, అతనికి అన్ని విధాల రాజకీయా భవిష్యత్తు నిచ్చిన బిఆర్ఎస్ ను వొదిలి కాంగ్రేస్ పార్టీకి రావడమే పెద్ద కుట్ర అన్నారు,కాంగ్రేస్ పార్టీని తెలివిగా మోసం చేస్తున్నాడని ఆరోపించారు, కాంగ్రేస్ పార్టీలో ముక్యులుగా ఉన్న నాపై దాడిచేపించాడని, తిరిగి కేసునుంచి తప్పించుకోవడానికి గత టిఆర్ఎస్ పార్టీ మరియు కాంగ్రేస్ పార్టీని రెండింటిని ఉపయోగించుకుంటున్నట్లు అనుమానాలు వ్యక్తం చేసారు. ఈ రాజకీయబ్రోకరిజంతో కాంగ్రేస్ పార్టీ నష్టపోతుందని అన్నారు,ప్రస్తుతం కాంగ్రేస్ పార్టీపై కొంతమందికి బ్రమలు తొలిగి పార్టీకి కార్యకర్తలు దూరం అయ్యే ప్రమాదం లేక పోలేదు అన్నారు,అసలు బిఆర్ఎస్ తో లోపాయికార ఒప్పందానికి పలుపడుతూ... కాంగ్రేస్ కార్యకర్తల మనోభావాలతో ఆడుకుంటూ, కాంగ్రేస్ పై విరక్తి వచ్చేలాగ ముసలం పుట్టిస్తున్నాడని, నాటకానికి తెరతీసి, కాంగ్రేస్ కార్యకర్తలను బిఆర్ఎస్ లోకి పంపించే కపట సూత్రానికి రచన చేశాడా! అంటూ శ్రీనివాస్ రెడ్డి అనుమానాలు వ్యక్తం చేసారు, చీమలు పెట్టిన గూట్లో పాము జొరబడినట్లు నైతికత కోల్పోయి కాంగ్రేస్ శ్రేణుల నోట్లో మట్టి కొడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో బయ్యారం మండలం లోని వివిధ గ్రామాల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు కార్యకర్తకు, సుమారు 20మంది పాల్గొన్నారు

# 'జంగిల్ రాజ్ వల్ల బిహార్‌లో జరిగిన అభివృద్ధి శూన్యం'- ఆర్‌జేడీపై ప్రధాని మోదీ ఫైర్

అని చెప్పుకునేవారు. తమను తాము చక్రవర్తులు అనుకునేవారు. కానీ మోదీ విభిన్నం. నాకు ప్రజలే మాయీ-బాప్. మీరే నా శక్తి. మీరే నా మార్గదర్శకులు. ప్రజల చేతిలోనే నా రిమోట్ కంట్రోల్ ఉంది. పెద్దసంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓట్లు వేస్తున్న ప్రజలకు నా అభినందనలు. అందరూ తప్పకుండా ఓటుహక్కును వినియోగించుకోవాలి. మళ్లీ తప్పకుండా ఎన్‌డీఏ కూటమే గెలుస్తుంది. రాష్ట్ర ప్రజలంతా ఇదే అనుకుంటున్నారు. రాష్ట్ర ప్రజల స్వప్నాలను, లక్ష్యాలను సాకారం చేయడమే మోదీ పని. ఇది మోదీ గ్యారంటీ' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

'చొరబాటుదారులపై ఆర్‌జేడీ, కాంగ్రెస్ పార్టీలు మెతక వైఖరిని అవలంభిస్తాయి. కానీ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం శ్రీరాముడు, ఛటీ మయ్యాలను ఆ పార్టీలు ఇష్టపడవు. అయోధ్యతో పాటు నిశాద్ రాజ్, మాతా శబరి, మహర్షి వాల్మీకీల పుణ్య క్షేత్రాలను దర్శించేందుకు విపక్ష నేతలు రెడీగా లేరు. వాళ్లకు దళితులు, బీసీలు అంటే ద్వేషం. ఆర్‌జేడీ, కాంగ్రెస్‌లకు అధికారం వస్తే, వాళ్లు చొరబాటుదారులకు వెనుక తలుపు నుంచి ఎంట్రీ కల్పిస్తారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఇదంతా చేస్తారు. కానీ దీని ప్రతికూల ప్రభావం దేశ ప్రజలపై పడుతుంది. భారత

పౌరులకు చెందాల్సిన ప్రతి దానిలో చొరబాటుదారులు వాటాను అడుగుతారు. ఛటీ మయ్యాపై ప్రజలకు ఉండే భక్తిని ఒక నాటకంగా రాహుల్ గాంధీ అభివర్ణించారు. ఈ ఎన్నికల ఫలితాల ద్వారా బిహార్‌లోని విపక్ష కూటమిలో ఉన్న పార్టీలు ఒకరి తలలను మరొకరు పగలగొట్టుకుంటాయి. ఆర్‌జేడీ, కాంగ్రెస్ మధ్య ఘర్షణ పతాక స్థాయికి చేరింది. ఇప్పుడు వాళ్ల డిప్యూటీ సీఎం అభ్యర్థి కూడా జంగిల్ రాజ్‌కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు' అని ప్రధాని మోదీ చెప్పారు.

# న్యూయార్క్‌కు కొంత సాయం చేస్తాం- మమ్దానీ గెలుపు తర్వాత వెనక్కి తగ్గిన ట్రంప్

ఏం చేస్తారో చూస్తామని మమ్దానీని ఉద్దేశించి ట్రంప్ వ్యాఖ్యానించారు.

"కమ్యూనిస్టులు, మార్క్సిస్ట్ సోషలిస్టులు, గ్లోబలిస్టులకు ఇప్పుడు అవకాశం లభించింది, కానీ వారు దేశానికి విపత్తును తప్ప మరేమీ అందించలేదు. ఇప్పుడు న్యూయార్క్‌లో ఆ కమ్యూనిస్ట్ ఎలా చేస్తారో చూద్దాం. మేము వారికి సహాయం చేస్తాం. కనీసం కొద్దిగానైనా సాయం చేస్తాం. న్యూయార్క్ విజయం సాధించాలని మేము కోరుకుంటున్నాం" – డొనాల్డ్ ట్రంప్, అమెరికా అధ్యక్షుడు

ట్రంప్ మమ్దానీ డెమోక్రటిక్ పార్టీపై కూడా ట్రంప్ విమర్శలు గుప్పించారు. డెమోక్రటిక్ పార్టీలో వామపక్ష భావజాలం విస్తరిస్తోందని, మమ్దానీ విజయమే అందుకే నిదర్శనమన్నారు.

"కాంగ్రెస్ డెమోక్రాట్‌లు అమెరికాకు ఏం చేయాలనుకుంటున్నారో మీరు చూడాలనుకుంటే, న్యూయార్క్‌లో జరిగిన ఎన్నికల ఫలితాలను చూడండి. అక్కడ వారి పార్టీ దేశంలోనే అతిపెద్ద నగరానికి ఒక కమ్యూనిస్ట్‌ను మేయర్‌గా నిలబెట్టింది. గుర్తుందా, మన దేశంలో ఏ పోస్టుకు కూడా మనం సోషలిస్ట్‌ను ఎన్నుకోం అని నేను చెప్పేవాడిని. మనం సోషలిస్టులను దాటేశాం. వారికి బదులుగా కమ్యూనిస్టులను పదవిలో ఉంచాం"– డొనాల్డ్ ట్రంప్, అమెరికా అధ్యక్షుడు

**ఎన్నికలకు ముందు ట్రంప్ ఏం అన్నారంటే!**

న్యూయార్క్ మేయర్ ఎన్నికలకు ముందు ట్రంప్ చేసిన కామెంట్స్ హెచ్చరిక ధోరణిలో ఉన్నాయి. మమ్దానీ నాయకత్వంలో న్యూయార్క్ సమగ్రంగా విపత్తును ఎదుర్కొంటుందని హెచ్చరించారు. మమ్దానీ గెలిస్తే తప్పనిసరి అయిన కనీస నిధులు తప్పితే ఫెడరల్ నిధులను విడుదల చేయబోమని స్పష్టం చేశారు. ఎన్నికల ఫలితాల తర్వాత ట్రంప్ మాటలో మార్పు కనిపించింది. న్యూయార్క్‌కు సహాయం చేస్తామని తాజాగా వ్యాఖ్యానించారు.

**మమ్దానీ చారిత్రక విజయం**

డెమోక్రాటిక్ సోషలిస్ట్ అయిన జొహ్రాన్ మమ్దానీ చారిత్రక విజయాన్ని నమోదు చేశారు. క్వీన్స్‌కు చెందిన ఈ అసెంబ్లీ సభ్యుడు న్యూయార్క్ నగరానికి మొదటి ముస్లిం మేయర్‌గా, అతి పిన్న వయస్కుడిగా చరిత్ర సృష్టించారు. మాజీ గవర్నర్ ఆండ్రూ క్యుమో (స్వతంత్ర అభ్యర్థి) రిపబ్లికన్ కర్టిస్ స్లివాలపై మమ్దానీ విజయం సాధించారు.

ది హిల్ నివేదిక ప్రకారం, మమ్దానీ ఒక మిలియన్ కంటే ఎక్కువ ఓట్లను సాధించారు. భారత సినీ దర్శకురాలు మీరా నాయర్ కుమారుడే మమ్దానీ. అలాగే, మమ్దానీ తన విజయోత్సవ ప్రసంగంలో 1947లో భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జవహర్‌లాల్ నెహ్రూ చేసిన ఐకానిక్ ప్రసంగం, 'ట్రైస్ట్ విత్ డెస్టినీ' నుంచి ఉటంకించడం గమనార్హం.

## బిహార్ ఎన్నికల్లో ఓట్లు చోరీకి బీజేపీ యత్నం- దేశాన్ని జంగిల్ రాజ్‌గా మార్చారు : రాహుల్ గాంధీ

: బిహార్ ఎన్నికల్లో ఓట్లు చోరీ చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురువారం ఆరోపించారు. దీనికి వ్యతిరేకంగా పోరాడాల్సిన బాధ్యత యువకులపైన ఉందని తెలిపారు. పూర్ణియాలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ప్రతీ ఎన్నికల్లో ఓట్లు చోరీ చేసి గెలుస్తుందని విమర్శించారు. యువతకు ఉపాధి కల్పించకుండా మోదీ కోటీశ్వరుల కోసమే పనిచేస్తున్నారని ఆరోపించారు. బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకపడిన ఆయన, రాష్ట్ర యువతను కార్మికులుగా మారుస్తున్నారని మండిపడ్డారు."బీజేపీ, ఎన్నికల సంఘం కలిసి హరియాణా ఎన్నికల్లో ఓట్లు చోరీ చేసిందని ప్రపంచానికి చూపించాం. అచ్చం అలాగే బిహార్‌లో కూడా ఓట్లు చోరీ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని నాకు అనిపిస్తుంది. గత బిహార్ ఎన్నికల్లో కూడా ఓట్లను దొంగిలించారు. ఓట్ చోరీలో నరేంద్ర మోదీ, అమిత్ షా, ఎన్నికల సంఘం పాత్ర ఉంది. దీనిని అడ్డుకుని రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత బిహార్ యువతపైన ఉంది. మీరందరూ పోలింగ్ బూత్‌లో చాలా జాగ్రత్తగా ఉండాలి.""బిహార్ అభివృద్ధి పథంలో దూసుకుపోవాల్సిన అవసరం ఉంది. ప్రపంచంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాలు, ఆస్పత్రులు బిహార్‌లో స్థాపించాలి. బిహార్ గ్లోబల్ టూరిజం, ఇండస్ట్రియల్ హబ్‌గా మారాలి. కానీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ ఈ పనులను కానివ్వరు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతిలో నీతీశ్ కుమార్ రిమోట్‌గా మారడం వల్లే ఏ పని చేయలేకపోతున్నారు. బిహార్ ప్రభుత్వం నీతీశ్ కుమార్ చేతుల్లో లేదు. బిహార్, దిల్లీ అధికారులతో పాటు ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేతుల్లోనే ప్రభుత్వం ఉంది." అని రాహుల్ గాంధీ అన్నారు.అనంతరం ఆరారియాలో నిర్వహించిన మరో ర్యాలీలో పాల్గొన్న రాహుల్ గాంధీ, దేశాన్ని జంగిల్ రాజ్యంగా మార్చారని ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై మండిపడ్డారు. నీతీశ్ కుమార్ బిహార్‌లోని జంగిల్ రాజ్ గురించి మాట్లాడుతున్నారని, కానీ ప్రధాని మోదీ, షా దిల్లీతో పాటు దేశవ్యాప్తంగా అలాంటి పరిస్థితిని తెచ్చారని ఆరోపించారు. ఈడీ, సీబీఐ, ఐటీ దాడులతో పాటు నిరుద్యోగం, విద్వేషాలు రెచ్చగొట్టి దేశంలో జంగిల్ రాజ్‌ను సృష్టించారని విమర్శించారు. బిహార్‌తో పాటు దేశ ప్రజల మధ్య ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విద్వేషాన్ని రెచ్చగొడుతున్నారని అన్నారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బిహార్ ఎన్నికల ప్రచారంలో ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. అరారియాలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రాహుల్ వద్దకు ఓ బాలుడు వచ్చాడు. అతడిని ఆప్యాయంగా పలకరించిన రాహుల్ ఆ బాలుడితో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా మీరు ఎప్పుడూ పెళ్లిచేసుకుంటారని రాహుల్‌ను ఆ బాలుడు ప్రశ్నించాడు. అందుకు నవ్వుతూ బదులిచ్చిన రాహుల్ తన పని పూర్తి అయిన తర్వాత పెళ్లి చేసుకుంటానని చెప్పారు. రాహుల్‌గాంధీతో జరిగిన సంభాషణ వివరాలను ఆ బాలుడు మీడియాతో పంచుకున్నాడు.

మరోవైపు బిహార్‌లో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తే ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం దిగిపోయి కొత్త సర్కార్ వస్తుందని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ అన్నారు. రాహుల్ గాంధీ చేస్తున్న ఓట్ చోరీ ఆరోపణలను ఆమె సమర్థించారు. ఈస్ట్ చంపారణ్ లోని గోవింద్ రాజ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ర్యాలీ పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బిహార్‌లో దాదాపు 65 లక్షల ఓట్లను తొలగించారని, హరియాణా అసెంబ్లీ ఎన్నికల సమయంలో 25 లక్షల ఫేక్ ఓట్లు యాడ్ చేశారని ఆరోపించారు.

## ట్రంప్ వ్యాఖ్యల ఎఫెక్ట్- అణు పరీక్షలకు ఆదేశించిన రష్యా అధ్యక్షుడు పుతిన్!

అణ్వాయుధ పరీక్షలను తాము తిరిగి ప్రారంభిస్తామని ఇటీవలే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన వేళ రష్యా అధ్యక్షుడు పుతిన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అణు పరీక్షలను తిరిగి ప్రారంభించడానికి ప్రతిపాదనలు సమర్పించాలని పుతిన్ తమ అధికారులను బుధవారం ఆదేశించారు. భద్రతా మండలితో జరిగిన సమావేశంలో పుతిన్ ఈ నిర్ణయం తీసుకున్నారు.

అమెరికా ముందుగా అణు పరీక్షలను తిరిగి ప్రారంభిస్తే, మాస్కో కూడా న్యూక్లియర్ టెస్టులను తిరిగి ప్రారంభిస్తుందని పుతిన్ తన మునుపటి ప్రకటనను పునరుద్ఘాటించారు. ఈ క్రమంలోనే వాషింగ్టన్ ఉద్దేశాలను విశ్లేషించి, అణు పరీక్షలను తిరిగి ప్రారంభించడానికి ప్రతిపాదనలను రూపొందించాలని రక్షణ, విదేశాంగ మంత్రిత్వ శాఖ, ఇతర ప్రభుత్వ సంస్థలను ఆదేశించారు.30 ఏళ్ల విరామం తర్వాత అణ్వాయుధ పరీక్షలను తాము తిరిగి ప్రారంభిస్తున్నామని అక్టోబరు 30న ట్రంప్ ప్రకటించారు. అణ్వాయుధాల విషయంలో అమెరికా, రష్యా, చైనా ఐదేళ్లలోపు సమాన స్థాయికి చేరుకునే అవకాశముందని వెల్లడించారు. అయితే అమెరికా ఇంధన కార్యదర్శి క్రిస్ రైట్ ఆదివారం ఈ వ్యాఖ్యలను తోసిపుచ్చారు. ట్రంప్ ఆదేశించిన అమెరికా అణు ఆయుధ వ్యవస్థ కొత్త పరీక్షలలో అణు విస్ఫోటనాలు ఉండవని అన్నారు.కాగా, అమెరికా సైన్యం గతంలో క్రమం తప్పకుండా అణ్వాయుధాలను పరీక్షించేది. కానీ 1992 నుంచి అణు పరీక్షలను ఆపేసింది. ఒక్క ఉత్తర కొరియా మాత్రమే ప్రస్తుతం అణు పరీక్షలు నిర్వహిస్తోంది. అయితే మళ్లీ 30 ఏళ్ల తర్వాత అమెరికా అణు పరీక్షలకు సిద్ధమవుతోంది. కాగా, 2023లో పుతిన్ ప్రపంచ అణు పరీక్ష నిషేధాన్ని రష్యా ఆమోదించడాన్ని రద్దు చేసే బిల్లుపై సంతకం చేశారు. ఈ క్రమంలో మళ్లీ అణు పరీక్షలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు.మరోవైపు బుధవారం జరిగిన భద్రతా మండలి సమావేశంలో రష్యా రక్షణ మంత్రి ఆండ్రీ బెలౌసోవ్ తమ అణు ఆయుధశాలలను ఆధునీకరించడానికి అమెరికా చేస్తున్న ప్రయత్నాల గురించి పుతిన్‌కు నివేదించారు. వాషింగ్టన్ అణు పరీక్షలను తిరిగి ప్రారంభిస్తే, అవి రష్యాకు సైనిక ముప్పుల స్థాయిని గణనీయంగా పెంచుతాయని తెలిపారు. ఆర్కిటిక్ నోవాయా జెమ్లియా ద్వీపసమూహంపై మాస్కో వెంటనే అణు పరీక్షలకు సన్నాహాలు ప్రారంభించాలని సూచించారు. 1990లో సోవియట్ యూనియన్ చివరిసారిగా అణ్వాయుధాన్ని పరీక్షించిన ప్రదేశం ఇదేనని, మళ్లీ అక్కడే అణు పరీక్షలు జరపాలన్నారు.

## హరియాణాలో ఓటు చోరీ అవాస్తవం- రాహుల్ నాయకుడిగా ఉన్నంత కాలం కాంగ్రెస్ గెలవదు : కిరణ్ రిజిజు

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిదంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను బీజేపీ తిరస్కరించింది. రాహుల్ గాంధీ అర్థం లేని మాటలు మాట్లాడుతున్నారని, అవన్నీ అవాస్తవాలు అని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు అన్నారు. వారి వైఫల్యాలను దాచుకోవడానకే ఇలాంటివి తప్పుడు వాదనలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కించపరచడానికే ఎన్నికల కమిషన్‌పై ప్రశ్నలు లేవనెత్తారని తెలిపారు. రాహుల్ నాయకుడిగా ఉన్నంత కాలం కాంగ్రెస్ గెలవదని సొంత పార్టీ నేతలే చెబుతున్నారని అన్నారు. బీజేపీ, ఈసీ కలిసి ఓట్లు చోరీకి పాల్పడ్డారంటూ రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేసిన కొద్ది గంటలకే కిరణ్ రిజిజు ఈ విధంగా స్పందించారు.ఓటింగ్, ఓటర్లతో సమస్య ఉంటే వారు ఎన్నికల కమిషన్, తర్వాత కోర్టుకు అప్పీల్ చేయాలి. కానీ వారు అలా చేయడం లేదు. కేవలం ప్రెస్ మీటింగ్ మాత్రమే నిర్వహిస్తున్నారు. మన సంస్థలను, ప్రజాస్వామ్యాన్ని అవమానిస్తున్నారు. రాహుల్ గాంధీ తన వైఫల్యాలను దాచి పెట్టడానికే ప్రెస్ మీటింగ్ ఉద్దేశం. బిహార్‌లో గురువారం పోలింగ్ ఉంది. ఇంకా హరియాణా గురించి కథలు పంచుకుంటున్నారు. బిహార్‌లో కాంగ్రెస్‌కు ఏం మిగలలేదని, హరియాణా సమస్యను లేవతనెత్తడం ద్వారా దృష్టిని మళ్లించడానికి ప్రయత్నిస్తోన్నట్లు ఉంది. ప్రతిపక్ష నాయకుడిగా ఆయన తీవ్రమైన సమస్యలపై మాట్లాడాలి. ఇలాంటి అంశాలపై సమయం వృథా చేయకూడదని నేను ఆయనకు సలహా ఇస్తానుహరియాణా ఎన్నికల్లో బ్రెజిల్‌కు చెందిన ఓ మోడల్‌కు కూడా 22 ఓట్లు ఉన్నాయంటూ చేసిన వ్యాఖ్యలపై కిరణ్ రిజిజు మండిపడ్డారు. 'రాహుల్ ఒక విదేశీ మహిళ పేరు కూడా ప్రస్తావించారు.

# పెబ్బేర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆకస్మిక తనికి ఇంటర్ విద్యాధికారి ఎర్ర అంజయ్య.



తొలి సమయం పెబ్బేరు నవంబర్ 6 ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేరును, వనపర్తి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎర్రఅంజయ్య ఆకస్మిక తనికి గురువారం చేయడం జరిగింది. కళాశాలలోని అన్ని రికార్డ్స్ , అడ్మినిస్ట్రేటివ్ రికార్డ్, విద్యార్థుల హాజరు పట్టిక రికార్డ్స్, మార్కుల రికార్డ్స్, అటెండెన్స్ రికార్డ్స్ , ఇతర రికార్డ్స్అన్నీకూడాపరిశీలించడం జరిగింది. ల్యాబ్ ల వివరాలుఅడిగితెలుసుకున్నారు.కళాశాల అధ్యాపకులకు ఒక్కొక్కరిని సిలబస్ వివరాలను అడుగుతూ , అన్ని వివరాలు నమోదు చేసుకోవడం జరిగింది. అన్ని రికార్డ్స్ ల పట్ల సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది. వీలైనంత త్వరగా అన్ని సబ్జెక్టుల సిలబస్ ను పూర్తి చేసి, విద్యార్థుల ఫిబ్రవరి నెల పరీక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు 90 రోజుల ప్రణాళికను, రోజువారి క్యూస్షన్స్ ను అధ్యాపకులు అమలుపరచాలని తెలిపారు. తరగతి గదిలోవిద్యార్థులతో మాట్లాడుతూ మీరు రెగ్యులర్గా గా కళాశాలకు రావాలని, మీకు ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్ కలదని, ఇంటర్ కమిషనర్ గారు కంట్రోల్ రూమ్ లో పర్యవేక్షిస్తారని, రెగ్యులర్ గా వచ్చి చదువుకొని కళాశాల రిజల్ట్ పెంచాలని , మీ భవిష్యత్తు మీ చేతుల్లో ఉందని విద్యార్థులకు సూచించడం జరిగింది.
ఈసారి గతంలో కంటే మొదటి సంవత్సరంలో విద్యార్థుల అడ్మిషన్సంఖ్యనుపెంచినందుకు కళాశాల అధ్యాపకులను అభినందించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎర్ర అంజయ్య, కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఓబుల్ రెడ్డి , విద్యార్థుల స్టూడెంట్ కౌన్సిలర్ సి కృష్ణయ్య, అధ్యాపకులు , హనుమంత్ రెడ్డి, జ్ఞానేశ్వర్ రెడ్డి, నవీన్ కుమార్, జాకీర్ హుస్సేన్, వెంకటలక్ష్మి, శిల్ప, విమలాదేవి కర్ణాకర్, బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు

## SGF అండర్ 17 సెయింట్ థామస్ హై స్కూల్ విద్యార్థి రాష్ట్ర స్థాయి హ్యాండ్బాల్ పోటీలకు ఎంపిక



తొలి సమయం వనపర్తి నవంబర్ 6 వనపర్తి జిల్లా కేంద్రంలని సెయింట్ థామస్ హై స్కూల్ విద్యార్థులు విద్యా రంగంతో పాటు క్రీడా రంగంలోనూ విశేష ప్రతిభ చూపుతున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు %ఖీతీ%.ప్రవీణ్ కుమార్ గారు మాట్లాడుతూ, నవంబర్ 7 నుంచి 9 వరకు జెడ్పీహెచ్ఎస్ హై స్కూల్ మైదానంలో జరగనున్న %ూ+ఖీ% అండర్ 17 ఇంటర్ డిస్ట్రిక్ట్ హ్యాండ్ బాల్ టోర్నమెంట్ కోసం బుధవారం జరిగిన జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో మానా వనపర్తి జిల్లాకు చెందిన సెయింట్ థామస్ హైస్కూల్ విద్యార్థి కె. రోహిత్ నాయక్ ఎంపికయ్యాడని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు %ఖీతీ%. ప్రవీణ్ కుమార్ గారు, %ూ+ఖీ% బోర్డు అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కుమార్ గారు మరియు %ూ.జు.ు%. ఉమాశంకర్ గారు తెలిపారు. మొత్తం 200మందిఆటగాళ్లలో రోహిత్ నాయక్ ఎంపిక కావడం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.

## నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన బిట్టు వెంకటేష్



తొలి సమయం పెబ్బేరు నవంబర్ 6 పెబ్బేరు మండలంలోని నూతనంగా మండల ఎంపీడీఓ గా భాద్యతలు స్వీకరించి నా బిట్టు వెంకటేష్ గారు పీఎం శ్రీ %బజూం% బునియాదిపూర్ పాఠశాల ను సందర్శించి న సందర్భంగా ఎంపీడీఓ గారిని సన్మానించిన పాఠశాల బృందం ఈ కార్యక్రమం లో %ఎజూవశీ% రోజా మేడం గారు గ్రామపంచాయతీ సెక్రటరీ కరుణాకరెడ్డి గారు ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్, దయానంద్ గారు పాల్గొన్నారు

## నవీన్ యాదవ్ ను కలిసిన పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు



తొలి సమయం పెబ్బేరు నవంబర్ 6జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గురువారం పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారంలో భాగంగా ఎర్రగడ్డలో ప్రేమ్ నగర్ సుల్తాన్ నగర్ లో ప్రచారం చేస్తున్న సమయంలో అభ్యర్థి నవీన్యాదవ్వచ్చిఅభినందించడం జరిగింది. జూబ్లీహిల్స్లో నవీన్ యాదవ్ విజయం కోసం కృషి చేస్తామని ఆయనకు భరోసా ఇచ్చారు. ఈ ఎన్నికల్లో ఘన విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్ నరసింహనాయుడు బుర్ర మోని రాములు యాదవ్ యుగేందర్ రెడ్డి భాను ప్రకాష్ రెడ్డి రణధీర్ రెడ్డి డైరెక్టర్ రాముడు వినయ్ కుమార్

# ఎక్సైజ్ సిబ్బందికి అండగా నిలబడతాం

**కొత్తగూడెం పీఅండ్ఈ స్టేషన్ ఘటనపై స్పందించిన టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు**

తొలి సమయం, కొత్తగూడెం నవంబర్ 05 : జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్లో మహిళ సీఐ వేధింపులు తాళలేక ఓ మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనపై టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు స్పందించారు. బాధితుల పక్షాన నిలబడతామని వెంటనే బాధితురాలైన మహిళా కానిస్టేబుల్ కి జరిగిన అన్యాయంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా అబ్కారీ అధికారి జానయ్య తో రేగా కాంతారావు ఫోన్లో మాట్లాడారు. ఈ విషయంలో ఎలాంటి లాలూచీలు లేకుండా వెంటనే సమస్య పరిష్కరించే విధంగా అధికారులు నిష్పక్షపాతంగా పనిచేయాలని తెలిపారు. అదేవిధంగా బాధితురాలైన సదరు మహిళా కానిస్టేబుల్ తో రేగా కాంతారావు ఫోన్లో మాట్లాడారు. సిబ్బందికి ఎప్పుడు ఆపద వచ్చినా తోడుగా నిలబడతామని, ఈ విషయంలో ఎవరు ఆందోళన చెందాల్సిన పనిలేదని ఆయన ధైర్యాన్ని ఇచ్చారు. పదిమంది ఒక్కసారిగా విధులు బహిష్కరించడం శోచనీయమని, ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా సరైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అధికారులకు సూచించారు

# పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ కట్టుబడి ఉంటుంది

**డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు**

తొలి సమయం పెబ్బేరు నవంబర్ 6 ప్రవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో అత్యవసర వైద్య సేవలు పొందినపేదలనుఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం సహాయనిధి, సీఎంఆర్ఎఫ్ 84చెక్కులను 22,05,500 /-రూపాయలను రాష్ట్రప్రణాళికసంఘంఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారులబ్ధిదారులకుఅందజేశారు ఈ సందర్భంగా డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారు మాట్లాడుతూగత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసిన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు, ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క గారు క్రమశిక్షణతో ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి పేద ప్రజలకు కావాల్సిన సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రికార్డు స్థాయిలో సీఎం రిలీఫ్ ఫండ్ ఇస్తున్నామని అన్నారు.
పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించటంజరుగుతుందన్నారు. ఆరోగ్యశ్రీ లేనివారికి చికిత్స అనంతరం సిఎంఆర్ఎఫ్ ద్వారా కొంత ఆర్థికఉపశమనం కల్పిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను గుర్తించి సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు.
సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్న లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి గారికి, డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారికి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



రాజేంద్రప్రసాద్ యాదవ్, రాష్ట్ర మైనార్టీ సీనియర్ నాయకులు కమర్ మియా,వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, వనపర్తి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సమద్ మియా, వనపర్తి జిల్లా సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ చంద్రశేఖర్ , వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్, వనపర్తి జిల్లా ఏఐపిసి ఉపాధ్యక్షులు నాగార్జున వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ బాబా, వనపర్తి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సి.పెంటన్న యాదవ్, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ గడ్డం వినోద్ , వనపర్తి మండల్ మాజీవైస్ ఎంపీపీ సురేష్ ,వనపర్తి మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల చంద్రశేఖర్, రిటైర్డ్ ఉపాధ్యాయ సంఘ అధ్యక్షుడు వేనా చారి,వనపర్తి మండల్ %చీూఖ×% అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్,పెబ్బేర్ మండల్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ నాయుడు, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఇర్ఫాన్ , పెద్దగూడెం మాజీ సర్పంచ్ జానకమ్మ, కొండన్న,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సహదేవుడు , మెంటే పల్లె రాములు,అబ్దుల్లా, హరి బాబురెడ్డి,పాండురవ్ ,జానంపేట నాగరాజ్, రాంబాబు, మన్యం,గోవింద్ ,రాములు, శ్రీనివాసులు, రమేష్, గోవర్ధన్, ఎల్లగౌడ్,బాల్రాజ్ ,చెన్నయ్య,పెద్దమందడి సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు,పాల్గొన్నారు.

# పెబ్బేరుమహిళ పాలిటెక్నిక్ కళాశాలలో బాల్యవివాహాల పై అవగాహన కార్యక్రమం









## యాక్సెస్ టు జస్టిస్ వారు100 రోజుల ప్రణాళికలో భాగంగ

తొలి సమయం పెబ్బేరు నవంబర్ 6 ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి %=ణూ% సమన్వయ కర్త ముబీన్ మాట్లాడుతూ.. దేశంలో బాలబాలికలకు కుటుంబంలో ఆర్థిక సమస్యలు కావచ్చు మరి పేదరికం కావచ్చు, మరియు ఇతర వేరే ఇంకేమైనా కావచ్చు...కానీ,చిన్నవయసులోనే పెళ్లిళ్ల చెయ్యడం ఎక్కువ అవుతున్న పరిణామంలో ఇళ్లలో ఎక్కువ మంది అమ్మాయిలు ఉంటే వారికి పెళ్లిలు తొందరగా చేస్తే కుటుంబ భారం కూడా తగ్గుతుంది అని భావించి తల్లిదండ్రులుచిన్నవయసులోనేఅమ్మాయిలకుబాల్యవివాహాలు చేస్తున్నారని, అలా చేస్తే అమ్మాయి చిన్న వయస్సులోనే గర్భం దాల్చడంతో వారి ఆరోగ్యం మీద చాలా ప్రభావం చూపుతుందని పుట్టబోయే పిల్లలకు కూడా చేడు ప్రభావం ఉంటుందని తెలియచేశారు... అలాగే జీవితంలో ఎలాంటి పరిస్థితులు వచ్చిన ఆ సమస్యలకి తట్టుకుని మంచిగా చదువుకుని జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని సూచించడం జరిగిందిఒక వేళ ఎవరైనా చట్టవ్యతిరేకంగాబాల్యవివాలు చేసినా, బాలకార్మికులుగా పనిలో ఉంచినట్లు అయితే, వెంటనే యాక్సిస్ టు జస్టిస్ వారికి కానీ చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 లేదా 112 వారికి కానీ, డయల్ 100 పోలీస్ వారికి కానీ,అంగన్వాడి టీచర్ కి తెలియచెయాలని చెప్పడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జయచంద్ర, అధ్యాపకులు దశరథ,మాట్లాడుతూ.. విద్యార్థులకుజీవిననైపున్యంతో పాటు, చదువు, మరియు సామాజిక అంశాలపై మీదు అవగాహన కలిగి ఉండాలని కోరారు.. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం అనిత,చిన్నబాబు,అనిల్,క్రాంతి, తిరుపతి, యశ్వంత్, మరియు విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు....!

దిన పత్రిక
తొలి సమయం
శుక్రవారం 07 నవంబర్ 2025


# గుండె లయ తప్పితే..?

బీపీ, షుగర్ లాంటి జీవనశైలి వ్యాధులు పెరుగుతుండడంతో గుండెపోటుతో పాటుగా ఈ ఆర్టియల్ ఫైబ్రిలేషన్ సమస్య కూడా పెరుగుతున్నది.

గుండెజబ్బులు అనగానే వెంటనే గుండెపోటు గుర్తుకొస్తుంది. కానీ గుండెపోటు సమస్య మాదిరిగానే గుండెజబ్బు కూడా ఉంటుంది. హృదయ స్పందనలో తేడాల వల్ల ఆర్టియల్ ఫైబ్రిలేషన్ అనే సమస్య ఇటీవల కాలంలో ఎక్కువైందన్నారు ఎస్టేర్ ప్రైమ్ ఆస్పత్రి ఇంటర్వేన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ రఘు. బీపీ, షుగర్ లాంటి జీవనశైలి వ్యాధులు పెరుగుతుండడంతో గుండెపోటుతో పాటుగా ఈ ఆర్టియల్ ఫైబ్రిలేషన్ సమస్య కూడా పెరుగుతున్నది. కాబట్టి దీనిపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని డాక్టర్ రఘు సూచించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్టియల్ ఫైబ్రిలేషన్ వ్యాధికి గల కారణాలు, నివారణోపాయాలను వివరించారు.

**ఆర్టియల్ ఫైబ్రిలేషన్ అంటే?**

గుండె సాధారణంగా నిమిషానికి 72 సార్లు కొట్టుకుంటుంది. ఈ హృదయ స్పందన ఒక క్రమపద్ధతిలో ఉండాలి. రెండు హార్ట్ బీట్ల మధ్య గ్యాప్ ఎక్కువైనా, తక్కువైనా హృదయ స్పందనలో తేడా వస్తుంది. దాంతో గుండె మరింత వేగంగా కూడా కొట్టుకోవచ్చు. ఇలా హృదయ స్పందనల్లో ఏర్పడే అపసవ్యతలనే ఆర్టియల్ ఫైబ్రిలేషన్ అంటారు. దీనివల్ల శరీరంలోని అవయవాలకు రక్తం సక్రమంగా సరఫరా కాదు. దాంతో రక్తం అంతా గుండె గదుల్లోనే పేరుకుపోతుంది. ఇలా నిల్వ కాబడిన రక్తాన్ని క్రమంగా గడ్డలుగా ఏర్పరుస్తుంది. ఈ రక్తం గడ్డలు గుండెకు మాత్రమే పరిమితం కాకుండా శరీరం అంతటా ప్రయాణిస్తాయి. ఇవి మెదడుకు సులువుగా వెళ్తాయి. అలా మెదడు రక్తనాళాల్లో ఈ గడ్డలు చేరినప్పుడు మెదడుకు రక్తసరఫరాలో అంతరాయం కలిగి బ్రెయిన్ స్ట్రోక్ వస్తుంది. పక్షవాతం రావడానికి 40 నుంచి 50 శాతం ఏట్రియల్ ఫిబ్రిలేషనే కారణం.



**ఎలా కనుక్కోవడం?**

ఆర్టియల్ ఫైబ్రిలేషన్ వల్ల హృదయ స్పందనల్లో వచ్చే హెచ్చుతగ్గులు స్థిరంగా ఉండవు. ఒక్కసారిగా తేడాలు వచ్చి, మళ్లీ మామూలవ్వొచ్చు. అందువల్ల ఈ సమస్యను ఈసీజీ ద్వారా తెలుసుకోవడం కూడా కొన్నిసార్లు కష్టం అవుతుంది. వైద్య సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన తరువాత హృదయ స్పందనల రేటును రికార్డు చేయడానికి అనేక రకాల డివైస్‌లు వచ్చాయి. యాపిల్ వాచ్‌లు, ప్రత్యేకమైన సాంకేతికత ద్వారా రూపొందించిన దుస్తుల ద్వారా కూడా వీటిని రికార్డు చేయవచ్చు. ఇంప్లాంటబుల్ లూప్ రికార్డర్ ద్వారా ఒక మైక్రోచిప్‌ని చర్మంలో అమర్చి, ఆర్టియల్ ఫైబ్రిలేషన్‌ను కనుక్కోవచ్చు. అయితే బీపీ, షుగర్ లాంటి వ్యాధులున్నవాళ్లు, అప్పటికే గుండెపోటు రావడం, గుండె పంపింగ్ సామర్థ్యం తక్కువగా ఉన్నవాళ్లు, ర్యుమాటిక్ హార్ట్ డిసీజ్ ఉన్నవాళ్లు, ఒకసారి స్ట్రోక్ వచ్చిన వాళ్లు ఈ పరీక్షల ద్వారా ఆర్టియల్ ఫైబ్రిలేషన్ సమస్య ఉందో లేదో చెక్ చేయించుకోవాలి. ఈ సమస్య ఉన్నవాళ్లలో గుండెదడ, ఆయాసం ఉంటాయి. ఎప్పుడూ నీరసంగా ఉంటుంటారు. కానీ పెద్దవాళ్లయితే వయసు వల్ల వచ్చిన నీరసం అని సరిపెట్టుకుంటుంటారు. కానీ అశ్రద్ధ చేయకూడదు. షుగర్ ఉండి, ఇలాంటి లక్షణాలుంటే ఏమాత్రం ఆలస్యం చేయకుండా డాక్టర్‌ను సంప్రదించాలన్నారు.

**ఎందుకిలా?**

సాధారణంగా వయసు పెరిగినాకొద్దీ శరీరంలోని అవయవాల్లో తేడాలు వస్తాయి. వాటి పనితీరు మందగిస్తుంది. అలా గుండె కొట్టుకోవడంలో కూడా సమస్యలు ఉత్పన్నమవుతాయి. దీనికి తోడు ఆధునిక జీవనశైలి వల్ల ముంచుకొచ్చిన అధిక రక్తపోటు, మధుమేహ వ్యాధులు ఉన్నవాళ్లలో కూడా ఈ ఆర్టియల్ ఫైబ్రిలేషన్ సమస్య వచ్చే అవకాశం ఎక్కువ. అంతేకాదు, ర్యుమాటిక్ హార్ట్ డిసీజ్ వల్ల కూడా గుండె కొట్టుకోవడంలో తేడాలు వస్తాయి.

**పరిష్కారం ఎలా.?**

మందుల ద్వారా గుండె గదుల్లో రక్తం గడ్డ కట్టకుండా చేయవచ్చు. నోటి ద్వారా తీసుకునే యాంటి కోయాగ్యులెంట్ మందులు 65 నుంచి 70 శాతం స్ట్రోక్ రిస్క్ రాకుండా నివారిస్తాయి. అయితే వీటి వల్ల రక్తస్రావం అయ్యేందుకు ఆస్కారం ఉంటుంది. అందువల్ల ఇప్పుడు కొత్త మందులు వచ్చాయి. నావల్ యాంటి కోయాగ్యులెంట్స్ అనే ఈ మందులు మరింత సమర్థవంతంగా పనిచేస్తాయి. రక్తస్రావం అయ్యే అవకాశం చాలా తక్కువ. ఈ సమస్య ఉన్నప్పటికీ మంచి చికిత్సలున్నాయి. కాబట్టి అవగాహన పెంచుకుని, సకాలంలో డాక్టర్‌ను సంప్రదించాలని డాక్టర్ రఘు సూచించారు.

# బరువు దించే.. బేరియాట్రిక్ కాలం మారుతున్నది...

విధానాలు, ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. దాదాపు అన్ని పనులూ టెక్నాలజీ సాయంతోనే జరిగిపోతున్నాయి. దీంతో శారీరక శ్రమ తగ్గిపోయింది. ఈ ధోరణి ఊబకాయానికి దారితీస్తున్నది. బరువు పెరిగేకొద్దీ జీవితం బరువుగా మారిపోతుంది. అయినా, నిర్లక్ష్యం చేస్తే తీవ్ర అనారోగ్య సమస్యలు రావచ్చు. ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదమూ ఉంది. బేరియాట్రిక్ సర్జరీలాంటి విధానాలతో ఊబకాయ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు.

**ఎవరికి చేయవచ్చు?**

బేరియాట్రిక్ సర్జరీ.. బరువును నియంత్రించే శస్త్రచికిత్స. ఇది 'బ్యరోస్' (బరువు) అనే పదం నుంచి వచ్చింది. అయితే, ఈ సర్జరీకి కొన్ని మార్గదర్శకాలు ఉన్నాయి. 40 బీఎంఐ (బాడీ మాస్ ఇండెక్స్)కంటే ఎక్కువ బరువు ఉన్నా.. లేదా 35 బీఎంఐ కంటే ఎక్కువ ఉండి.. మధుమేహం, అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, ఊపిరితిత్తులపై ఒత్తిడి (అబ్‌స్ట్రక్టివ్ స్లీప్ ఆప్నియా) తదితర సమస్యలతో బాధపడుతున్నా.. బేరియాట్రిక్ సర్జరీ చేయాలని ఓ నియమం. గత ఏడాది ఈ మార్గదర్శకాలకు కొన్ని మార్పులు చేశారు. ఆ ప్రకారం.. బీఎంఐ 35 కంటే ఎక్కువగా ఉన్నా.. బీఎంఐ 30 కంటే ఎక్కువ ఉండి వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నా.. బేరియాట్రిక్ సర్జరీ చేయవచ్చు. భారతీయుల విషయానికొస్తే.. బీఎంఐ 27 కంటే ఎక్కువ ఉంటూ.. ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉన్నప్పుడు నిరభ్యంతరంగా ఈ సర్జరీకి వెళ్లవచ్చు.



**బీఎంఐ ప్రకారం..** ఒక వ్యక్తి బరువు (కిలోలలో)ను ఎత్తు (మీటర్ స్కేర్‌లలో)తో భాగిస్తే వచ్చే ఫలాన్నే సదరు వ్యక్తి బీఎంఐగా పరిగణిస్తారు. సాధారణ వ్యక్తుల బీఎంఐ 18-27 మధ్య ఉండాలి. అదే,18 కంటే తక్కువ ఉంటే పోషకాల లోపంతో బాధపడుతున్నట్టు. బీఎంఐ 27.5 కంటే ఎక్కువైతే ఊబకాయంగా పరిగణించవచ్చు.బీఎంఐ 35 కంటే ఎక్కువైతే.. మార్బిడ్ ఒబేసిటీ. ప్రాణాంతక ఊబకాయంగా భావించాలి. బీఎంఐ 50 కంటే ఎక్కువైతే.. 'సూపర్ ఒబేసిటీ'గా పరిగణిస్తారు. ఇది చాలా ప్రమాదకర స్థాయి. శరీరం రోగాల పుట్టగా మారిపోవచ్చు.

**జాగ్రత్తలు :** బీఎంఐ 25 స్థాయిలో ఉన్నప్పుడే అప్రమత్తమైతే మంచిది. ఆరోగ్యకరమైన ఆహార విధానాన్ని కొనసాగించాలి. చెడు కొవ్వులకు, ప్రాసెస్ చేసిన ఆహారానికి దూరంగా ఉండాలి.రోజూ అరగంట అయినా వ్యాయామం చేయాలి. ఒత్తిడి పెంచుకోకూడదు. మూడుపదుల తర్వాత తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలి. బరువు పెరగడం వల్ల.. షుగర్ స్థాయి పెరుగుతుంది. ఊపిరితిత్తులపై ఒత్తిడి పెరుగుతుంది. ఫలితంగా శ్వాస సమస్య ఏర్పడుతుంది. సీ-పాప్ యంత్రాలు వాడాల్సిన పరిస్థితి ఉత్పన్నం అవుతుంది.

**కీళ్లనొప్పులు వస్తాయి...**

మహిళల్లో సంతానలేమి (ఇన్‌ఫెర్టిలిటీ) సమస్య వస్తుంది. ఫ్యాటీలివర్ ఏర్పడి.. సిరోసిస్‌కు దారితీసే ప్రమాదం ఉంది.

**నిర్ధారణ పద్ధతులు :** ఒక వ్యక్తి అధిక బరువు లేదా ఊబకాయంతో బాధపడుతున్న విషయాన్ని శాస్త్రీయంగా గుర్తించేందుకు రెండు పద్ధతులు ఉన్నాయి. మొదటిది.. అందరికీ తెలిసిన బీఎంఐ. రెండోది.. వెయిస్ట్ హిప్ రేషియో (నడుము/తుంటి నిష్పత్తి). ఈ నిష్పత్తి మహిళల్లో 0.8 కంటే తక్కువ ఉండాలి. పురుషుల్లో 1 కంటే తక్కువ ఉండాలి. అనంతరం రక్తపరీక్షలు, ఊపిరితిత్తులు, గుండె పరీక్షల ద్వారా ఏ అవయవంపై ఎంత ఒత్తిడి పడుతుందో తెలుసుకోవచ్చు.

**చికిత్సా విధానాలు :** అధిక బరువుకు రెండురకాల ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఒకటి సర్జికల్ పద్ధతి. దీన్నే బేరియాట్రిక్ సర్జరీ అంటారు. రెండోది.. ఎండోస్కోపిక్ పద్ధతి. బేరియాట్రిక్ పద్ధతిలో న్యూరో హార్మోనల్ సైకిల్‌ను నియంత్రించడంతో పాటు శరీరంలోని ఇన్సులిన్ రెసిస్టెన్స్‌ను తగ్గించి, ఇన్సులిన్ ఊటను బాగా పెంచుతారు. ఫలితంగా జీవక్రియ వేగవంతమై, కొవ్వు కరిగిపోతుంది. బేరియాట్రిక్ సర్జరీకి పెద్దగా సమయం పట్టదు. మొత్తం శస్త్రచికిత్స గంటన్నర నుంచి రెండు గంటల్లో పూర్తవుతుంది. రోగిని నాలుగు రోజుల్లో డిశ్చార్జ్ చేయవచ్చు. శస్త్ర చికిత్స జరిగిన 10 రోజుల తరువాత రోగులు సాధారణ జీవనాన్ని గడపవచ్చు.

**ఎండోస్కోపిక్ పద్ధతి :** ఇది కూడా సురక్షితమైన విధానమే. కాకపోతే, 27-30 బీఎంఐ ఉన్నవారికే ఎండోస్కోపీ ద్వారా చికిత్స చేస్తారు. ఇందులో మళ్లీ రెండురకాలు. ఇంట్రాగ్యాస్ట్రిక్ బెలూన్ ఈ పద్ధతిలో రోగి పొట్టలోకి సైన్ నింపిన సిలికాన్ బెలూన్ పంపుతారు. దాదాపు ఆరు నెలల తర్వాత.. దాన్ని ఎండోస్కోపీ పద్ధతిలో తొలగిస్తారు. రోగి ఆరోగ్య పరిస్థితిని బట్టి ఆ తర్వాత మరో బెలూన్ పంపాలా లేదా అనేది నిర్ణయిస్తారు.

**బేరియాట్రిక్ సర్జరీతో ఉపయోగాలు**

70-80 శాతం అదనపు బరువు తగ్గిపోతుంది.
80-90 శాతం టైప్-2 డయాబెటిస్ నియంత్రణలోకి వస్తుంది.
70-80శాతం అధిక రక్తపోటు అదుపులోకి వచ్చేస్తుంది.
ఊపిరితిత్తులపై ఒత్తిడి తగ్గిపోతుంది. ఇక, సీ-పాప్ అవసరం ఉండదు.
మహిళల్లో సంతానలేమి సమస్య తీరిపోతుంది.అవయవ మార్పిడి అవసరమైన రోగులకు తగిన అవయవాలు లభిస్తాయి. ఎందుకంటే, అధిక బరువు సమస్య ఉన్న వారికి.. వారి పరిమాణానికి సరిపడా అవయవాలు లభించడం కష్టం.

**ఎండోస్లీవ్ :** ఎండోస్కోపిక్ స్లీవ్ గ్యాస్ట్రోప్లాస్టీ.. పద్ధతిలో రోగి పొట్ట సైజును తగ్గిస్తారు. దీంతో, ఇట్టే పొట్ట నిండిపోతుంది. తక్కువ ఆహారం తీసుకుంటారు. ఈ రెండు పద్ధతుల్లోనూ ఇన్‌పేషెంట్‌గా ఉండాల్సిన అవసరం రాదు. దాదాపుగా అదే రోజు డిశ్చార్జ్ చేస్తారు. తొలుత కొంత అసౌకర్యంగా అనిపించినా.. వెంటనే సర్దు కుంటుంది. ఈ విధానాల్లో తీవ్ర దుష్ఫలితాలు ఉండవు. అన్నిటికీ మించి ఊబకాయం వల్ల వచ్చే ప్రాణాపాయం తప్పుతుంది.

# తమలపాకుతో చాలా లాభాలు

**తమలపాకు ఆరోగ్యానికి మంచిది. ఇందులో కాల్షియం, ఫోలిక్ యాసిడ్, విటమిన్ ఎ, సి పుష్కలంగా ఉంటాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలోనూ సాయపడుతుంది. తమలపాకు తింటే మరెన్నో ఉపయోగాలు..**



ప్రతి రోజు 7 తమలపాకులను ఉప్పుతో కలిపి ముద్దగా నూరి వేడినీళ్లతో తీసుకుంటే బోద వ్యాధితో బాధపడుతున్న వారికి చక్కని ఫలితం కనిపిస్తుంది. తమలపాకు రసాన్ని రెండు కళ్లలోనూ చుక్కలుగా వేస్తే రేచీకటి సమస్య క్రమంగా తగ్గుతుంది. తమలపాకు రసాన్ని టీ స్పూన్ మోతాదులో తీసుకుంటే గుండె పనితీరు మెరుగుపడుతుంది. ఎక్కువగా కూర్చొని పనిచేసేవారికి సాధారణంగా ఎదురయ్యే సమస్య వెన్నునొప్పి. వేడిగా ఉండే తమలపాకు రసాన్ని కొబ్బరినూనెతో కలిపి బాగా మిక్స్ చేసి, వెన్నుకు మర్దన చేయడం వల్ల తక్షణ ఉపశమనం కలుగుతుంది. శ్వాస సంబంధిత సమస్యతో బాధపడేవారు ఆవనూనెను గోరువెచ్చగా చేయాలి. దీనిలో తమలపాకును నానబెట్టి ఈ మిశ్రమాన్ని ఛాతి మీద రాస్తే ఉపశమనం దొరుకుతుంది.రోజూ ఒక తమలపాకును తింటే మలబద్ధకం సమస్య తగ్గిపోతుంది. దెబ్బలు తగిలినప్పుడు వాపు, రక్తం గడ్డ కట్టడం లాంటివి జరిగినప్పుడు తమలపాకును వేడి చేసి వాపు లేదా రక్తం గడ్డ కట్టిన ప్రాంతంలో కట్టులాగా కడితే వెంటనే ఉపశమనం కలుగుతుంది.భోజనం తర్వాత తమలపాకు తింటే నోరు శుభ్రమవుతుంది. ఇది జీర్ణక్రియకు బాగా తోడ్పడుతుంది. కానీ ఈ ఆకును అధికంగా తీసుకుంటే అనర్థాలు ఎదురవుతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పాన్, ఇతర ఏ రూపంలో అయినా రోజుకు ఒక ఆకును మించి తీసుకోవద్దని చెబుతున్నారు.చుండ్రు సమస్యతో బాధపడుతున్నవారు తమలపాకులను ముద్దగా చేసి తలకు పట్టించాలి. గంటసేపు ఆగి తలస్నానం చేస్తే చుండ్రు సమస్య తగ్గుతుంది. ఇలా చుండ్రు సమస్య తగ్గేవరకు వారానికి రెండుసార్లు చొప్పున చేయవచ్చు.

# చలికాలంలో పిల్లల ఆరోగ్యాన్ని కాపాడండిలా..!

చలికాలం వచ్చిందంటే చాలు.. పెద్దలకే కాదు.. పిల్లలకూ శ్వాస కోశ సమస్యలు ఎదురవుతుంటాయి. దగ్గు, జలుబు, జ్వరం తదితర అనారోగ్య సమస్యలు పెద్దల కన్నా పిల్లల్నే ఎక్కువగా ఇబ్బందులకు గురిచేస్తాయి. ఈ క్రమంలో పిల్లల ఆరోగ్యాన్ని కాపాడడం చాలా అవసరం. కింద సూచించిన పలు సలహాలను పాటిస్తే చలికాలంలో పిల్లల్ని ఇన్‌ఫెక్షన్లు, శ్వాసకోశ సమస్యల బారి నుంచి కాపాడవచ్చు. మరి ఆ సలహాలు, సూచనలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందామా..! చలికాలంలో పిల్లలు పొద్దున్నే నిద్ర లేవడానికి బద్ధకిస్తుంటారు. ఈ సమస్య లేకుండా చేయాలంటే.. పిల్లల్ని రాత్రిపూట త్వరగా పడుకోబెట్టాలి. అలాగే తేలిగ్గా జీర్ణమయ్యే ఆహారాలను రాత్రి పూట ఇవ్వాలి. దీంతోపాటు పాలను కూడా తాగించాలి. దీంతో చక్కగా నిద్ర పడుతుంది. ఉదయాన్నే ఉత్సాహంగా నిద్ర లేస్తారు. చలికాలంలో రాత్రి లేదా పగలు ఎప్పుడైనా సరే పిల్లలు బయటకు వెళ్తుంటే ఉన్ని దుస్తులు వేయాలి. ఈ కాలంలో ఐస్‌క్రీములు, కూల్ డ్రింక్‌లు వంటివి కొనివ్వడం మానేయాలి. పిల్లల తలను కప్పి ఉంచేలా స్వెటర్, మంకీ క్యాప్‌లను ధరింపజేయాలి. చలికి పాదాలు పగలకుండా ఉండేందుకు సాక్సులు, షూ ధరింపజేయాలి. చేతులకు గ్లోవ్స్ వేయాలి.






# అన్ని ఫ్లూ జ్వరాలకీ ఒకే వ్యాక్సిన్!



జలుబు, దగ్గులతో అతలాకుతలం చేసేది ఫ్లూ. ఇప్పటికే కొన్ని రకాల ఫ్లూ వైరస్‌లకి వ్యాక్సిన్లు ఉన్నాయి. కాని కొన్ని రకాల వైరస్‌ల వల్ల కలిగే ఫ్లూని ఏమీ చేయలేకపోతున్నాం. అయితే ఇప్పుడు అన్ని రకాల ఫ్లూ వైరస్‌లనూ నియంత్రించడానికి ఒకే వ్యాక్సిన్‌ను రూపొందించడానికి కసరత్తు జరుగుతోంది. జలుబుకు మందులు వాడితే వారంరోజుల్లో వాడకపోతే ఏడు రోజుల్లో తగ్గుతుందని ఓ మాట ఉండనే ఉంది.

అంటే జలుబును నియంత్రించే సరైన చికిత్స లేదని అర్థం. జలుబు కొన్ని వేల రకాల వైరస్‌లలో ఏదో ఒకదానివల్ల కలుగుతుంది. ఇవన్నీ ఫ్లూ వైరస్‌లే. అందుకే ఇన్ని రకాల వైరస్‌లకు వ్యాక్సిన్లు తయారుచేయడం కష్టమైంది. కాని ఇప్పుడు అన్నిటికీ కలిపి ఒకే వ్యాక్సిన్‌ను తీసుకొచ్చే పనిలో ఉన్నారు పరిశోధకులు. ఫ్లూ వైరస్‌ల ఉపరితలం మీద హీమాగ్లుటినిన్ అనే ప్రొటీన్ ఉంటుంది. హోస్ట్ కణాలపై దాడి చేయడానికి ఇదే మార్గదర్శనం చేస్తుంది.

ఈ ప్రొటీన్ వల్లనే వైరస్ మనల్ని ఇన్‌ఫెక్ట్ చేస్తుంది. ఈ హీమాగ్లుటినిన్‌లో తల (హెడ్), తోక (స్టాక్) అనే రెండు భాగాలుంటాయి. వీటిలో తల భాగం అన్ని వైరస్‌లలో ఒకేలా ఉండదు. కాని స్టాక్ మాత్రం దాదాపుగా ఒకేలా ఉంటుంది. అందువల్ల హీమాగ్లుటినిన్ స్టాక్‌ను టార్గెట్ చేస్తూ వ్యాక్సిన్‌ను తయారుచేయవచ్చని భావిస్తున్నారు సైంటిస్టులు. ఇందుకోసం కైమెరిక్ హీమాగ్లుటినిన్ అనే ప్రొటీన్ రకంపై పరిశోధనలు కొనసాగిస్తున్నారు. ఈ పరిశోధనలు విజయవంతం అయితే యూనివర్సల్ ఇన్‌ఫ్లుయెంజా వ్యాక్సిన్ రాక ఎంతో దూరంలో ఉండదంటున్నారు ప్రొఫెసర్ ఫ్లోరియన్ క్రామర్.



దిన పత్రిక తొలి సమయం
శుక్రవారం 07 నవంబర్ 2025

# విశుద్ధ భక్తులుగా మార్చే భక్తిమంత్రం దామోదర దివ్య లీల!





పరమ పవిత్రమైన కార్తీకమాసానికే 'దామోదర మాసమని' కూడా పేరు. వైష్ణవ సంప్రదాయాన్ని పాటించేవారిలో కొందరు ఈ ప్రత్యేక మాసాన్ని పౌర్ణమినుండి పౌర్ణమివరకు, మరికొందరు అమావాస్యనుండి అమావాస్య వరకు జరుపుకుంటారు. ఈ మాసం పొడుగునా భక్తులు శ్రీకృష్ణుడిని దామోదరుడిగా కొలవడం విశేషం. తల్లి యశోద చేతిలో బద్ధుడై తాడుతో రోకలికి కట్టేయించుకున్న చిన్ని కృష్ణుని లీలనే 'దామోదర లీల'గా ప్రసిద్ధి చెందింది. ఆ విశేషాలే ఈవారం ఇక్కడ.

**గోష్టే దామోదర ఇతి గోపీభిః పరిగీయత....**

శ్రీకృష్ణునికిగల ఈ దామోదర నామం గొప్పతనాన్ని ఈ శ్లోకం చక్కగా వివరించింది. శ్రీకృష్ణుడు ఏ విధంగా భక్త పరాధీనుడో 'దామోదర లీల' చాటుతుంది. శ్రీకృష్ణుడు దేవాదిదేవుడైనా, దేవతామూర్తులు అందరూ వారి ఆధీనంలోనే వున్నా తన విశుద్ధభక్తురాలైన యశోదమ్మకు మాత్రం తానే బద్ధుడయ్యాడు. అదెలా అన్నదే ఇక్కడ అత్యంత ఆసక్తికరం. యశోదా కృష్ణుల మధ్యగల ఈ వాత్సల్యరసాన్ని శ్రీల ప్రభుపాదులవారు గొప్పగా వ్యాఖ్యానించారు. 'దేవదేవుడైన శ్రీకృష్ణుని లీలలతో కలిగే సంభ్రమాశ్చర్యాలకు ఇదొక ఉదాహరణ. సకల సర్వావస్థలలోనూ భగవంతుడు భగవంతుడే. తాను దేవాదిదేవుడైనా సరే, తన శుద్ధభక్తుని ముందు మాత్రం ఒక ఆటవస్తువుగా మారతాడు. విశుద్ధభక్తులైనవారు కేవలం అంతటి నిర్మలమైన ప్రేమభావనతోనే శ్రీకృష్ణునికి భక్తిపూర్వక సేవలు చేస్తారు. ఆ సమయంలో ఆ శుద్ధభక్తులు ఒక్కోసారి భగవంతుని నిజస్థితినీ మరచిపోతుంటారు. సహజ అనురాగంతో, అప్రయత్న పూర్వకంగా, ఐశ్వర్యభావ రహితంగా వారు చేసే ఆరాధనలను భగవంతుడు మరింత ప్రియంగా స్వీకరిస్తాడు.

**భగవంతుడు ఎప్పుడు అతిప్రసన్నుడవుతాడు?**

సాధారణంగా, ఎక్కువ మంది భక్తులు భగవంతుణ్ణి ఐశ్వర్యభావంతోనే సేవిస్తుంటారు. కానీ, భక్తుడు తన విశుద్ధమైన ప్రేమానురాగాల కారణంతో 'భగవంతుడు తనకన్నా అంత ముఖ్యుడు కాదని' తలుస్తుంటాడు. అప్పుడే ఆ దేవదేవుడు అతిప్రసన్నుడవుతుంటాడు. ఆదిధామమైన గోలోక బృందావనంలో ఇలాంటి భావనలోనే దామోదర లీలలు సాగాయి. కృష్ణుని స్నేహితులు అతనిని తమలో ఒకనిగానే భావించారు. మర్యాదపూర్వకమైన ప్రత్యేకతలు చూపాలని అనుకోలేదు. అదే విధంగా, విశుద్ధభక్తులైన శ్రీకృష్ణుని తల్లిదండ్రులుకూడా అతనిని తమ పిల్లాడిలానే భావించారు. తల్లిదండ్రుల చివాట్లనూ 'వేదమంత్రాల ప్రార్థనలకన్నా ప్రియంగా' విన్నాడు. జనసామాన్యాన్ని ఆకర్షించే నిమిత్తం దివ్యధామమైన గోలోక బృందావనంలోని తన నిత్యలీలలను ప్రదర్శించేందుకు ఆ దేవదేవుడైన శ్రీకృష్ణుడు ఈ భౌతిక జగత్తులో అవతరించినపుడు తన తల్లి యశోదకు సంపూర్ణ ఆధీనతనే ప్రదర్శించాడు. వెన్నకుండలను పగులగొట్టి అందులోని వెన్నను మిత్రులకు, తోటి ఆటగాళ్లకు, బృందావనంలోని భాగ్యవంతమైన కోతులకు పంచి పెట్టి, యశోదమ్మ కూడబెట్టిన వెన్నను పాడు చేసేవాడు.

**కన్నీటి పర్యంతమైన కృష్ణుడు....**

యశోదమ్మ అది చూసి, ప్రేమతో తన పుత్రునిపట్ల ఒక బూటకపు శిక్షను ప్రదర్శించాలని అనుకుంది. సాధారణంగా, ఇండ్లలో జరిగే విధంగా 'ఒక తాడు తెచ్చి బంధిస్తున్నానని' కృష్ణుడిని భయపెట్టింది. యశోదమ్మ చేతిలోని తాడును చూసి భగవంతుడు భయంతో తల దించుకొని, సామాన్య బాలుని వలె ఏడవటం ప్రారంభించాడు. ఆ కన్నీటితో కంటి కాటుక చెదరిపోయింది. కన్నీరు చిన్నిబుగ్గలపై ఏకధాటిగా కారసాగింది. శ్రీకృష్ణుని దివ్యస్థితిని గురించి తెలిసిన కుంతీదేవికి ఈ సన్నివేశం అత్యంత ప్రియంగా తోచింది. వాస్తవానికి, శ్రీకృష్ణుడు భయానికే భయం కలిగించేవాడైనా తనను శిక్షించాలనుకున్న తల్లిని చూసి భయపడ్డాడు.

కుంతీదేవికి ఆ దేవదేవుని దివ్యత్వం తెలుసు. యశోదమ్మ ఇవేవీ పట్టించుకోలేదు. ఆమె స్థితి కుంతీదేవికన్నా ఉన్నతమైంది. యశోదమ్మ భగవంతుడినే తన పుత్రునిగా పొంద గలిగింది. అయితే, తన పుత్రుడు భగవంతుడనే విషయాన్ని యశోదమ్మ మరచిపోయేలా చేసింది ఆ దేవదేవుడే. ఒకవేళ ఆమెకు శ్రీకృష్ణుని దివ్యత్వమే తెలిసి వుంటే అతనిని శిక్షించడానికి సంకోచించేది. కానీ, తాను తన ప్రియమైన తల్లిముందు బాల్యచేష్టలను ప్రదర్శించాలని శ్రీకృష్ణుడు తలచడం వల్ల ఆ విషయాన్ని యశోదమ్మ మరచిపోయేలా చేశాడు.

**ఎంతటి అదృష్టవంతురాలో....**

ఆ తల్లి తనయుల నడుమ వాత్సల్య భావన అక్షరాలకు అందనిది. అత్యంత సహజాతి సహజంగా అది వెల్లడైంది. ఈ సంఘటనను తలచుకున్న కుంతీదేవి మోహపరవశురాలైంది. ఆ తల్లీ తనయుల ప్రేమను కీర్తించడం కన్నా మరొకటి చేయలేకపోయింది.

సర్వశక్తి సంపన్నుడైన శ్రీకృష్ణుడినే ప్రియపుత్రునిగా అదుపులో వుంచగలిగిన యశోదమ్మ ప్రేమస్థితి అద్వితీయం, అనిర్వచనీయం. చరాచర జగత్తులోని సమస్త ప్రాణులకూ ముక్తిని ప్రసాదించేవాడైన ఆ దేవదేవునితో బ్రహ్మదేవుడు గాని, పరమశివుడు గాని, చివరకు అర్ధాంగి సాక్షాత్తు లక్ష్మీదేవి గాని పొందని దుర్లభమైన కృప తల్లి యశోద పొందింది (శ్రీమద్భాగవతం: 10.9.20). శ్రీల ప్రభుపాదవంటి గొప్ప విశుద్ధభక్తుని మార్గనిర్దేశకత్వంలో 'మనమూ శ్రీకృష్ణునిపై అంతటి గొప్పభక్తిని కలిగివుందాం'. అంతటి నిర్మల భక్తుడు మాత్రమే కృష్ణభక్తిని జాతి, కుల, మత బేధాలకు అతీతంగా సమస్త మానవాళికీ ప్రసాదించగలడు.

**భగవంతుడు ఒక్కడే....!**

ఎంతోమంది తాము భగవంతుడవ్వాలనే కోరికతో ఆధ్యాత్మికంగా అనేక ప్రయత్నాలు చేస్తుంటారు. అలాంటి వారికి చివరకు మిగిలేది వట్టి ప్రయాస మాత్రమే. ఎందుకంటే, జీవాత్మ ఎన్నటికీ భగవంతుడు కాలేడు గనుక. భగవంతుడనేవాడు ఎన్నటికీ ఒక్కడే. జీవాత్మలమైన మనమంతా భగవంతుని అంశా స్వరూపులం. పరమాత్మ ముందు జీవాత్మ అత్యంత అల్పం. కేవలం మనలోని అహంకారమే మనం పరమాత్మతో సమానమనే భావనను కలిగిస్తుంటుంది. ఇది మానవుని అతిపెద్ద భ్రమ. కానీ, భక్తులు మాత్రం తమకుగల విశుద్ధమైన ప్రేమతో యశోదమ్మలా భగవంతుణ్ణే జయిస్తుంటారు. ఇది శ్రీకృష్ణుడు తన భక్తులపై చూపే కారుణ్యవర్షం. యశోదమ్మ పొందిన ఈ మహద్భాగ్యాన్ని శుకముని కొనియాడిన తీరు అపురూపం.

# రాశిఫలాలు



**మేషం :** ఇతరులతో గౌరవించబడే ప్రయత్నంలో సఫలమవుతారు. కుటుంబపరిస్థితులు సంతృప్తికరంగా లేకపోవడంతో మానసిక ఆందోళన చెందుతారు. ప్రతిపని ఆలస్యంగా పూర్తిచేస్తారు. వృత్తిరీత్యా జాగ్రత్తగా ఉండటం మంచిది. విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తుంది.

**వృషభం :** విందులు, వినోదాలకు దూరంగా ఉండట మంచిది. ఆకస్మిక ధననష్టం కలిగే అవకాశం ఉంది. మానసిక ఆందోళనతో ఉంటారు. కుటుంబంలో మార్పును కోరుకుంటారు. ప్రతి చిన్న విషయంలో ఆటంకాలు ఎదురవుతాయి. ఆరోగ్యం గురించి ప్రత్యేక శ్రద్ధ అవసరం.

**మిథునం :** తోటివారితో విరోధం ఏర్పడకుండా జాగ్రత్త వహించడం మంచిది. వ్యాపార మూలకంగా ధననష్టం కలిగే అవకాశాలు ఉన్నాయి. వృథా ప్రయాణాలు ఎక్కువ చేస్తారు. కుటుంబ విషయాల్లో అనాసక్తితో ఉంటారు. స్త్రీలు విశ్రాంతి తీసుకోవడం అవసరం.

**కర్కాటకం :** ప్రయాణాలు ఎక్కువగా చేయాల్సి వస్తుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. అనవసరంగా డబ్బు ఖర్చవడంతో ఆందోళన చెందుతారు. విదేశయాన ప్రయత్నాలకు మార్గం సుగమమవుతుంది. ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించక తప్పదు.

**సింహం :** నూతన గృహకార్యాలపై శ్రద్ధవహిస్తారు. ఆకస్మిక ధనలాభంతో ఆనందిస్తారు. బంధు, మిత్రులతో కలిసి విందు, వినోదాల్లో పాల్గొంటారు. దైవదర్శనం చేసుకుంటారు. భక్తిశ్రద్ధలు అధికమవుతాయి. స్థిరాస్తులకు సంబంధించిన సమస్యలు పరిష్కరింపబడతాయి.

**కన్య :** ఆకస్మిక ధనలాభంతో రుణబాధలు తొలగిపోతాయి. సమాజంలో మంచిపేరు సంపాదిస్తారు. ఇతరులు మిమ్మల్ని ఆదర్శంగా తీసుకోవడానికి కృషిచేస్తారు. స్త్రీలు, బంధు, మిత్రులను కలుస్తారు. కుటుంబపరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి.

**తుల :** ఆకస్మిక ధనలాభం ఉంటుంది. కుటుంబం అంతా సంతోషంగా కాలక్షేపం చేస్తారు. ప్రయత్నకార్యాల్లో దిగ్విజయాన్ని పొందుతారు. ఒక ముఖ్యమైన పని పూర్తికావడంతో మిక్కిలి ఆనందిస్తారు. కీర్తి, ప్రతిష్ఠలు పొందుతారు. శాశ్వత పనులకు శ్రీకారం చుడతారు.

**వృశ్చికం :** మీ పరాక్రమాన్ని ఇతరులు గుర్తిస్తారు. శత్రుబాధలు తొలగిపోతాయి. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేర్చుకుంటారు. మిక్కిలి ధైర్య, సాహసాలు కలిగి ఉంటారు. సూక్ష్మబుద్ధితో విజయాన్ని సాధిస్తారు. ముఖ్యమైన వ్యక్తులను కలుస్తారు. ఆకస్మిక లాభాలు ఉంటాయి.

**ధనుస్సు :** ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతారు. పోట్లాటలకు దూరంగా ఉండటం మంచిది. అనారోగ్య బాధలను అధిగమించడానికి ఔషధసేవ తప్పదు. స్థిరాస్తులకు సంబంధించిన విషయాల్లో తొందరపాటు పనికిరాదు. రుణప్రయత్నాలు ఆలస్యంగా ఫలిస్తాయి. సోదర వైరం కలిగే అవకాశం ఉంటుంది.

**మకరం :** కుటుంబ కలహాలు దూరమవుతాయి. ప్రయత్నకార్యాలకు ఆటంకాలు ఎదురవుతాయి. వృథా ప్రయాణాల వల్ల అలసట చెందుతారు. చెడు పనులకు దూరంగా ఉండటం మంచిది. అందరితో స్నేహంగా ఉండటానికి ప్రయత్నించాలి. ఆర్థిక ఇబ్బందులు స్వల్పంగా ఉంటాయి.

**కుంభం :** కోరుకునేది ఒకటైతే జరిగేది మరొకటవుతుంది. అనారోగ్య బాధలు స్వల్పంగా ఉన్నాయి. వేళప్రకారం భుజించడానికి ప్రాధాన్యమిస్తారు. చంచలం వల్ల కొన్ని ఇబ్బందులెదురవుతాయి. మనోనిగ్రహానికి ప్రయత్నించాలి. పిల్లలపట్ల ఏమాత్రం అశ్రద్ధ పనికిరాదు.

**మీనం :** కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. సహనంవహించడం అన్నివిధాలా మేలు. పరిస్థితిని మీ అదుపులో ఉంచుకోండి. బంధు, మిత్రులతో విరోధం ఏర్పడకుండా జాగ్రత్తపడటం మంచిది. అనవసర ధనవ్యయంతో రుణప్రయత్నాలు చేయాల్సి వస్తుంది.

# రాష్ట్ర ప్రభుత్వంలోని బీసీ మంత్రులు రాజీనామా చేయాలి.



తొలి సమయం తొర్రూరు నవంబర్ 6మన రాష్ట్రంలోని బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇంత కాలం తర్వాత తూతూ మంత్రంగా రిజర్వేషన్ల పెంపు ప్రక్రియను చేపట్టి కోర్టుల్లో విఫలం చెందడంతో చేసేదేమీలేక చేతులెత్తేసిందని, ఇన్ని రోజులు బీసీలను మభ్యపెట్టి, మోసం చేసినందుకు బాధ్యత వహించి, రాష్ట్ర ప్రభుత్వంలోని బీసీ మంత్రులు వెంటనే రాజీనామా చేయాలని సామాజికవేత్త దొనికెన కుమారస్వామి డిమాండ్ చేశారు.

తొర్రూరు డివిజన్ కేంద్రంలో గురువారం నాడు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో దొనికెన మాట్లాడుతూ, రాష్ట్ర జనాభాలో రెండున్నర లక్షలకు పైగా మరియు 60 శాతానికి పైగా ఉన్న బీసీలలో దాదాపు 140 కులాలు ఉన్నాయని, వీటిలో ఇప్పటివరకు కనీసం గ్రామ స్థాయిలో వార్డు మెంబర్ కూడా కాలేని పరిస్థితిలో చాలా కులాలు ఉన్నాయని, వీరంతా రాజ్యాంగం కల్పించిన హక్కులను పొందలేక దశాబ్దాల తరబడి తీవ్రంగా నష్ట పోతున్నారని దొనికెన అన్నారు. ఈ 140 కులాలన్నిటికీ కలిపి ప్రస్తుతం ఉన్న చట్టబద్ధ రిజర్వేషన్ల శాతం సరిపోయేంత లేక పోవడంతో చాలా కులాలకు ఎన్నో రంగాలలో ప్రాతినిధ్యం దక్కడంలేనందున రిజర్వేషన్ల శాతం పెంచితే అలాంటి వారికి అవకాశాలు వచ్చి, వారు కూడా చైతన్యవంతులై అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారని అన్నారు. అలాంటి పరిస్థితులు రావాలంటే అన్ని కులాల వారు భేషజాలకు పోకుండా సహకరించాలని ఆయన కోరారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచడం వలన రాష్ట్రంలోని బీసీయేతర కులాలకు ఏఏ రంగాల్లో, ఏఏ విభాగాల్లో ఇప్పటివరకు ఉన్న చట్టబద్ధ హక్కులకు ఎలాంటి భంగం కలుగదని ఆయన వివరించారు. ఇప్పుడు అమలులో ఉన్న పూర్తి రిజర్వేషన్లలో ఎవరి వాటా వారికి ఉండగా, బీసీలకు అదనంగా ఇంకొంత కలపడం వల్ల విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ఇప్పటివరకు ప్రాతినిధ్యం లేని బీసీ కులాలకు లబ్ది చేకూరుతుందని ఆయన తెలిపారు. తద్వారా రాష్ట్రంలో సామాజిక సమానత్వానికి న్యాయం చేసినవారిగా చరిత్రలో నిలిచిపోయినవారిమి అవుతామని కుమారస్వామి అన్నారు. రిజర్వేషన్లు వంద శాతం అనుకుంటే, అగ్రవర్ణ కులాలకు ప్రత్యేకంగా 10శాతం రిజర్వేషన్లు ఉండగా, ఎస్సీలకు 20శాతం, ఎస్టీలకు 15శాతం కేటాయించినా, ముస్లిం మైనార్టీలకు 04శాతం పోగా మిగిలిన 51శాతం రిజర్వేషన్లు బీసీలకు కేటాయించుటకు వీలు ఉంటుందని దొనికెన తెలిపారు. అగ్ర కులాల వారు బీసీ రిజర్వేషన్లను అడ్డుకోకుండా ఇలాంటి ఒక అవకాశం కోసం పోరాడాలని అలాగే బీసీ రిజర్వేషన్ల పెంపుకు మనస్ఫూర్తిగా సహకరించాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా వీలైనంత త్వరగా చట్టానికి అనుగుణంగా, కోర్టుల్లో కొట్టివేయని విధంగా రిజర్వేషన్ల ప్రక్రియను చేపట్టి, ఏ అడ్డంకులు రానివ్వనీయకుండా అనుకూలమైన తీర్పు కోసం కృషి చేసి ఈ సమస్యను పరిష్కరించి, బీసీలకు తగిన న్యాయం చేయాలని, లేనిపక్షంలో బీసీ ఎంపీలు, బీసీ ఎమ్మెల్యేలు, బీసీ ఎమ్మెల్సీలు, బీసీ ప్రభుత్వ సలహాదారులు, వివిధ కార్పోరేషన్ల బీసీ చైర్మన్లు, నామినేట్ పదవుల్లో ఉన్న బీసీ నాయకులు కూడా రాజీనామా చేయాల్సి వస్తుందని, అలాగే ఈ సమస్యను పరిష్కరించకుండా ఇలాగే సాగదీస్తూ కాలయాపన చేస్తే అధికార యంత్రాంగాన్ని ప్రజల్లో తిరగనీయకుండా గెరావ్ చేయవలసివస్తుందని దొనికెన హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమం లాంటి మరొక ఉద్యమం రాష్ట్రంలో రాక ముందే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమీక్షించుకొని సాధ్యమైనంత తొందరలో చట్టబద్ధంగా బీసీ రిజర్వేషన్లను పెంచాలని దొనికెన విజ్ఞప్తి చేశారు.



# సకల ఐశ్వర్య ప్రదాయకం ఓం శ్రీం శ్రియై నమః

సువర్ణవృద్ధిం కురు మే గృహే శ్రీః
సుధాన్యవృద్ధిం కురు మే గృహే శ్రీః
కళ్యాణవృద్ధిం కురు మే గృహే శ్రీః
విభూతి వృద్ధిం కురు మే గృహే శ్రీః

ధనం, ధాన్యం, పుత్రులు, మిత్రులు, బంధువులు, వాహనాలు, భృత్యులు, దాసీజనం మొదలైన వానిని 'అష్ట ఐశ్వర్యాలు' అని పూర్వకాలంలో అనేవారు. ప్రస్తుత కాలంలో ఆరోగ్యం, సంతోషం, సంతృప్తి, ప్రశాంతత, ధైర్యం, జ్ఞానం, విద్య, శక్తి మొదలైన వానిని 'అష్ట ఐశ్వర్యాలు'గా గుర్తించాల్సి ఉంది. మొదటివి కనిపించే ఐశ్వర్యాలు కాగా, తర్వాతివి కనిపించకుండా మనలోనే ఉండి మనలను ప్రేరేపించి, మన స్థాయిని పెంచే ఐశ్వర్యాలు. ఇవన్నీ మనలో, మనతోనే ఉండాలంటే మనం వాటికి మూలమైన పాంచభౌతిక శక్తితో కలిసి ఉండాలి. కనిపించే సంపదలన్నీ అనుభవిస్తుంటే అయిపోతుంటాయి. కనిపించని సంపదలు ఎంత అనుభవించినా తరగకుండా ఉంటాయి. సంతోషం, ధైర్యం, ఆరోగ్యం, జ్ఞానం మొదలైన వాటన్నిటికీ లెక్కలు కట్టడం అసాధ్యం. ఇవి తరగని సంపదలు. ఇంకా పెరుగుతూనే ఉంటాయి. వాటిని ఇంకా పెంచుకుంటూ పోవాలి. అవి పెరుగుతుంటేవ్యక్తిలో శక్తి పెరిగి, నందాత్ముడవుతుంటాడు. మనలోని, మన చుట్టూ వున్న పాంచభౌతిక శక్తికే 'శ్రీం' అని పేరు. ఆ శక్తితో మనం ఎంత ఎక్కువసేపు గడిపితే అంతగా మనలోకి ప్రసరించి, మన మానసిక, భౌతిక శరీరాలను సమన్వయం చేస్తుంది.

# సమస్యా నీదే.. పరిష్కారమూ నీదే!

**- గీతా వాక్యం - న కాంక్షే విజయం కృష్ణ! న చ రాజ్యం సుఖానిచ!**

**- కింనో రాజ్యేన గోవింద! కిం భోగైర్జీవితేన వా? (భగవద్గీత - 1- 32)**

'కృష్ణా! నాకు విజయంపై కోరికలేదు. ఓ! గోవిందా.. నాకు ఈ రాజ్యంతో గానీ, భోగాలతో గానీ, జీవితంతో గానీ ఏ విధమైన ప్రయోజనం లేదు!' అంటూ కురుక్షేత్రంలో అర్జునుడు అస్త్రసన్యాసం చేశాడు. అది కురుక్షేత్రం. అంటేనే కార్యక్షేత్రం. అక్కడ కర్తవ్యాన్ని నిర్వహించాలే కానీ, సొంత భావనలకు అవకాశం ఉండదు. క్షత్రియుడిగా అర్జునుడి కర్తవ్యం ధర్మహాని జరుగుతున్న సమయంలో, అధర్మాన్ని నిగ్రహించి ధర్మాన్ని సంస్థాపించడం. నిర్దేశిత ధర్మాచరణకు సిద్ధమై కురుక్షేత్రానికి వచ్చిన అర్జునుడు.. ఇరుసైన్యాలలో తనవారిని చూసి, విమోహియై అస్త్రసన్యాసం చేస్తున్నాడు. కార్యాచరణవేళ సమర్థుడైన వ్యక్తి అస్త్రసన్యాసం చేయడం అవాంఛనీయం. లక్ష్యం నిర్దేశితమైంది. వనరులు సమకూర్చుకున్నారు. యోజనా ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఎవరి బాధ్యతలు వారికి అప్పగించడం జరిగింది. అర్జునుడి కార్య నిర్వహణా దక్షత, ధైర్య సాహసాలు, ప్రజ్ఞాపాటవాలు, గతంలో తాను సాధించిన విజయాలు ప్రాతిపదికగా.. అతణ్ని పూర్తిగా నమ్మి ఏడు అక్షౌహిణులతో పదకొండు అక్షౌహిణుల సైన్యాన్ని ఎదిరించడానికి రంగం సిద్ధమైంది. ఆ సమయంలో అర్జునుడు అస్త్రసన్యాసం చేశాడు. ఇక్కడ కృష్ణా, గోవిందా అనే రెండు సంబోధనలు ముఖ్యమైనవి. 'కృష్..' అనేది భూవాచకం. భూమి ఫలితాన్నిస్తుంది. భూమి కృషికి, కర్తవ్యపాలనకు సంకేతం. 'ణ' కారం నివృత్తి మార్గం. ఫలితాపేక్షతో చేసే కృషి వల్ల మోక్షం రాదు. ఫలితాపేక్షలేకుండా ఎవరైతే కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వహిస్తారో వారికి మోక్షం వస్తుంది. 'నేను చంపుతున్నాను' అనే కర్తృత్వ భావన అర్జునుడిలో ఉంది. గోవిందా అనడంలో 'గో' శబ్దం ఇంద్రియాలకు ప్రతీక. ఇంద్రియాలను జయించిన వారికి శాశ్వతమైన ఆనందాన్ని ఇచ్చేవాడు గోవిందుడు. ఇంద్రియాలను జయించడం అంటే ఇంద్రియాల పని విధానాన్ని అవగాహన చేసుకొని, వాటిని ప్రభావవంతంగా ఉపయోగించుకోవడం మాత్రమే. జీవితమనే మరొక పదం ఉన్నది ఇందులో. బతకడం వేరు, జీవించడం వేరు. జీవించడంలో ప్రయోజనం ఉంది. అర్థవంతమైన, ప్రయోజనకరమైన, ఆనందకరమైన, అభ్యుదయకారకమైనది జీవితం. సుఖభోగాలు రెండూ భౌతిక జీవితానికి సంబంధించినవే. ప్రలోభానికి గురిచేసేవే. రాజ్యమూ శాశ్వతం కాదు. 'అశాశ్వత రాజ్యభోగాల కోసం, అయినవారిని అంతమొందించడం యుక్తమా?' అని సంశయిస్తున్నాడు అర్జునుడు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101